www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక :25 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 శనివారం, ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 25 | Rangareddy | Editor : Yela.Purushotham | 18 Saturday, APRIL 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఉన్నత విద్య సాంకేతిక రంగంలో విద్యార్థులు అభివృద్ధి చెందాలి

- హైదరాబాద్ సెక్షన్ ఐ ఇ ఇ ఇ.వైస్ చైర్మన్ బాల ప్రసాద్.



**మొయినాబాద్, ఏప్రిల్ 17(నగర నిజం):** దేశంలో ప్రస్తుతం సాంకేతికత ఆవిష్కరణలతో ఎంతో అభివృద్ధి చెందుతున్న కారుణంలో విద్యార్థులు కొత్త ధోరణిలను ఎంచుకొని అన్వేషించేందుకు లక్ష్యంగా ముందుకెళ్లాలని హైదరాబాద్ ఐఎల్ఈ సెక్షన్ వైస్ చైర్మన్ బాల ప్రసాద్ అన్నారు శుక్రవారం మొయినాబాద్ లోని విద్యార్థి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి అవగాహన సదస్సునువిద్యార్థులకు నిర్వహించారు విద్యార్థి కళాశాల చైర్మన్ పళ్ళ రాజేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే వేడుకలను ఏర్పాటు చేయడంలో ఆయన ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తూ సమస్త నాయకత్వ బృందం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సృజన .డీ న్ పద్మజ. అకాడమిక్ జి శ్రీలత డైరెక్టర్ ప్లేస్మెంట్ వెంకటాచలం కన్వీనర్ డాక్టర్ అరుణకుమారి జాతీయస్థాయి ఏకతాన్ 2026 నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న హైదరాబాద్ సెక్షన్ ఐఈఈఈ ఈ వాయిస చైర్మన్ బాల ప్రసాద్ మాట్లా డుతూ ఉన్నత విద్యలో విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కొత్తవారని ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థులు నూతన నైపుణ్యంతో ఉన్నత విద్యలో మంచి భవిష్యత్తును సంపాదించుకోవాలని పేర్కొన్నారు ఉన్నత విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్స్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరిగిన జీహెచ్ఎంసీ పరిధికి అనుగుణంగా హెచ్ఆర్ఏ పెంపు ఉత్తర్వులు ఇవ్వాలి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 ( నగరనిజం ) :** వేగంగా విస్తరించిన నగర పరిధికి అనుగుణంగా జీహెచ్ఎంసీ పరిధి విస్తరించిందని, 8 కి.మీ. ల పరిధి నిర్ధారించి 24 శాతం హెచ్ఆర్ఏ పెంపు ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా పక్షాన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఆర్ అండ్ బీ అధికారుల నుండి రిపోర్ట్ తెప్పించుకున్నానని త్వరలో జీహెచ్ఎంసీ పరిధి నుండి 8 కి.మీ. ల దూరం వరకు ఉన్న గ్రామాలకు హెచ్ఆర్ఏ 24 శాతం చెల్లించే ఉత్తర్వులు ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా నాయకులు కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, నాయకులు రమేష్, బాలకృష్ణ, గోవర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

- ఎమ్మార్పీఎస్ డిమాండ్

**మేడ్చల్, ఏప్రిల్ 17 (నగరం నిజం):**తెలంగాణలోని 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగలకు జనాభా ప్రాతిప దికన 11 శాతం కోటా కేటా యించాలని



ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా విభాగం డిమాండ్ చేసింది. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాదిగల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని, ప్రస్తుతం ఉన్న 9 శాతం కేటాయింపు తమ హక్కులను దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాలని కోరారు.?ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ, సీనియర్ నాయకులు కోరపాక అంజి మాదిగ, విహెచ్ పి ఎస్ నాయకులు వినయ్ ఎంజేఫ్, రాష్ట్ర నాయకులు మనోహర్, మేడ్చల్ జిల్లా యువసేన అధ్యక్షుడు పరుశురాం మాదిగ, ఎల్ల సంతోష్, రమేష్ తో పాటుస్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్' బిల్లు చారిత్రాత్మకం


- ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన మేడ్చల్ బీజేపీ మహిళా అధ్యక్షురాలు శైలజ హరినాథ్
- బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలపాలని పిలుపు



**మేడ్చల్, ఏప్రిల్ 17 (నగర నిజం)** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నారీ శక్తి వందన్' బిల్లు మహిళా సాధికారతకు ఒక చారిత్రాత్మక అడుగు అని మేడ్చల్ బీజేపీ మహిళా అధ్యక్షురాలు శైలజ హరినాథ్ అభివర్ణించారు. రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్న దృఢ సంకల్పంతో ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు తమ ఆలోచనా శక్తితో, అద్భుతమైన నాయకత్వ లక్షణాలతో నేడు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని ప్రశంసించారు. గతంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నో సానుకూల మార్పులు వచ్చాయని, రాజకీయాల్లోనూ మహిళలకు విశేషమైన అవకాశాలు లభిస్తున్నాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు. కేవలం కుటుంబ వ్యవస్థకే పరిమితం కాకుండా, భవిష్యత్తు రాజకీయ ముఖచిత్రంలో మహిళలు అత్యంత కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదుగుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం, ప్రత్యేకించి ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమని కొనియాడారు. మహిళా అభ్యున్నతి కోసం భారతీయ జనతా పార్టీ చేస్తున్న సేవలు అనిర్వచనీయమని పేర్కొన్న ఆమె.. పార్టీలకతీతంగా ఈ బిల్లును అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా సమర్థించి, ఆమోదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు శ్రీకాంత్, రాష్ట్ర–మండల నాయకులు సంతోష్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దాస్, కార్యదర్శి మల్లేష్, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళి గుప్తా, ప్రతిభ, నరేందర్, ఇతర నాయకులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, హేమారెడ్డి, బాబు రాజ్, సాయి, అర్జున్, నాగరాజు, వెంకటేష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదో సారి రక్త దానం చేసిన న్యాయవాది పురుషోత్తం

**రాయికల్ ఏప్రిల్ 17 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కళావతి అనే మహిళకు అత్యవసర శాస్త్ర చికిత్స కోసం రక్తము అవసరమైన సందర్భంలో న్యాయవాది అల్లే పురుషోత్తం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఇది ఆయన చేసిన తొమ్మిదోవ రక్తదానం కావడం విశేషం. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసినందుకు ఆయనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా అల్లే పురుషోత్తం మాట్లాడుతూ.... రక్తదానం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని కొందరిలో ఉన్న అపోహలు పూర్తిగా తప్పని అన్నారు. రక్తదానం చేయడం వలన శరీరంలో కొత్త రక్తంఉత్పత్తి అవుతుందని, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా తగ్గుతుందని తెలిపారు. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



## బీసీ మహిళలకు చట్టసభలో సబ్ కోట ఏర్పాటు చేయాలి



- న్యూ డిల్లి తెలంగాణ భవన్లో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో నిరసన

**న్యూ డిల్లి ఏప్రిల్ 17(నగరనిజం న్యూస్)** తెలంగాణ భవన్లో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బీసీలకు మహిళలకు మహిళా రిజర్వేషన్లు సబ్ కోట ఏర్పాటు చేయాలని చట్టసభలో రిజర్వేషన్ కల్పించాలని నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూద నా చారి, మాజీ పీసీసీ ప్రెసిడెంట్ ఎంపీ మాజీ హను మంతరావు , మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై పార్లమెంట్లో బి సి మహిళలకు సబ్కుట్ ఏర్పాటు చేయాలని చేయనీడలో బి సి మహిళా రిజర్వేషన్ పత్రాలను తుంచి వేయడమైనది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కేసిన శంకర్ రావు ప్రధాన కార్యదర్శి.మహిళా సంఘం అధ్యక్షురాలు తెలంగాణ మనీ మంజరి , గుజ్జ కృష్ణ , తాటికొండ విక్రమ్ గౌడ్ , శ్యామ్ కుర్మా , లింగం గౌడ్ బీసీ కుల సంఘాల ప్రధాన కార్యదర్శి వలబోజు నరసింహ చారి కాలేజ్ జగన్నాధం సుజాత విజయలక్ష్మి తారకేశ్వరి తండోపతండాలుగా ఢిల్లీకి వచ్చి నిరసన తెలిపే తెలియజేశారు కనివిని ఎరుగని పద్ధతిలో ఢిల్లీలో రెండు రోజులు ధర్నా నిర్వహించి బీసీ మహిళలకు చట్టసభలో సబ్ కోట ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేయడమైనది అన్ని రాష్ట్రాల ప్రతినిధులు మహిళా సంఘాలు పాల్గొన్నారు.



## ఘనంగా అంబికానాధ శర్మకు సన్మానము



**కామారెడ్డి ఏప్రిల్ 27 (నగరనిజంన్యూస్)**శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో కామారెడ్డి వివేకానంద కాలని లోని నల్లహనుమన్ దేవాలయ ప్రాంగణము లో శ్రీ బచ్చు ప్రదీప్ అంబిక పర్యవేక్షణలో కోటి పార్థివలింగా ర్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నవని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు 8143390588 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీ సౌభాగ్యవతి అంబిక ప్రదీప్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ శివార్చన పార్థివలింగార్చన చేయడము,చేయించడం మా గురువు గారి ఆశీర్వాద బలము తో ఇంత వైభముగ జరిగినది అని అన్నారు.మరియు బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ ను నిర్వాహకులు మరియు దేవస్థాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ కొండ అశోక్ , కమిటీ సభ్యులు తమ్మిశ్రీనివాస్ తదితరులు ద్వాదశ జ్యోతిర్లింగ మందిర అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని కమ్మగూడకు చెందిన బోనగిరి ఆంథోనీకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్
ఇబ్రహీంపట్నం / నగరనిజం



# తెలంగాణ ఆత్మగౌరవంపై అవమానకర వ్యాఖ్యలు

- **శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ తీవ్ర నిరసన**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నగర నిజం ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించేలా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "తెలంగాణ రాష్ట్రం సాధారణంగా ఏర్పడినది కాదు. ఇది ప్రజల దీర్ఘకాల పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలితం. అలాంటి చరిత్రను అవమానించడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించినట్లే" అని స్పష్టం చేశారు. అలాగే, తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని, వెంటనే వాటిని వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మియాపూర్ ప్రాంత కాంగ్రెస్ నాయకులు,



యువనేత యలమంచి ఉదయ్ కిరణ్ కూడా పాల్గొని ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ 'తెలంగాణ ఆత్మగౌరవంపై ఎవరైనా దాడి చేస్తే యువత ముందుండి ప్రతిస్పందిస్తుంది. మా రాష్ట్ర గౌరవాన్ని కాపాడటం మా బాధ్యత. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు ప్రజల ముందు క్షమాపణ చెప్పాల్సిందే" అని హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పలుమార్లు తేజస్వి సూర్య పేరును ప్రస్తావిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా మాట్లాడినందుకు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి సిగ్గు శరం లేదా?" అంటూ నాయకులు మండిపడ్డారు. అలాగే, తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా అదే పార్టీ ముందుకు తీసుకెళ్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నినాదాలతో ప్రాంగణం మార్మోగిపోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మొత్తానికి, తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై శేరిలింగంపల్లి ప్రాంతంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతూ, ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

# తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఉద్యోగ సంఘాల నాయకులు



**కొల్లాపూర్ ఏప్రిల్ 17 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం చిన్నంబావి మండలంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, సీపీసీ రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని, హెల్త్ స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండల తహశీల్దార్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జెఏసి నాయకులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటారు.

## పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం సమర్పణ..



**రాయికల్ ఏప్రిల్ 17 (నగర నిజం)** తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి రాయికల్ మండలం నాయకుల ఆధ్వర్యంలోతాసిల్దార్ నాగార్జున గారికి ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ రాయికల్ మండలం వినతి పత్రంతహశీల్దార్ నాగార్జున కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెరుకు మహేశ్వర శర్మ, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి రజనీకాంత్ ,జిల్లా కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్,మండల అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పుర్రె రమేష్,మండల కార్యవర్గ సభ్యులు జయదేవ్ వర్మ ,కల్వకోట కార్తీక్,పి ఆర్ టి యు,టి ఆర్ టి యు యస్ టి యు పెన్షన్నర్ల సంఘం,వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్‌లో మోతె రోహిత్ ఆగ్రహం

- **తేజస్వి సూర్యపై తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 17( నగర నిజం ప్రతినిధి ):**హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు మోతె రోహిత్ నాయకత్వం వహించారు. గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం, బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రత్యేకంగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను లక్ష్యంగా చేసుకుని మోతె రోహిత్ మండిపడ్డారు. "తేజస్వి సూర్యలాంటి నాయకులు తెలంగాణ చరిత్రను అవమానించేలా మాట్లాడటం చాలా దురదృష్టకరం. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను చిన్నబుచ్చే హక్కు ఎవరికీ లేదు" అని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవాన్ని దెబ్బతీయడమే. తేజస్వి సూర్యకు సిగ్గు శరం లేకుండా ఇలా మాట్లాడటం చాలా బాధాకరం" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోతె రోహిత్ తన ప్రసంగంలో పలుమార్లు తేజస్వి



సూర్య పేరును ప్రస్తావిస్తూ తీవ్రంగా విమర్శించారు. "దేశవ్యాప్తంగా ఉన్న నాయకులు ప్రాంతీయ భావాలను గౌరవించాలి. కానీ తేజస్వి సూర్య మాత్రం బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు నినాదాలు చేస్తూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "తేజస్వి సూర్య డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ నిరసనను మరింత ఉధృతం చేశారు. పూలమాలలు సమర్పిస్తూ అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం, నిరసన ప్రాంగణం మొత్తం నినాదాలతో మార్మోగింది. పోలీసుల సమక్షంలో కార్యక్రమం కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తానికి, ఈ నిరసనలో ప్రధానంగా తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మోతె రోహిత్ చేసిన ఘాటు వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**రాయికల్ ఏప్రిల్ 17 (నగర నిజం)** ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ రద్దు చేసి, వెంటనే పీఅర్సీ ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అంతడుపుల గంగారాజం, బొల్లె గంగాధర్, రాపర్తి నర్సయ్య, ఎలిగేటి రాజాకిశోర్, దొంతి సతీష్, గాజంగి రాజేశం, ముక్కెర శేఖర్, చల్ల లక్ష్మారెడ్డి, కడుకుంట్ల అభయ్ రాజ్, చెట్పల్లి బాపూరావు, తిరుకోవెల వెంకట్ నర్సయ్య,ఆశన్న,నిరంజన్,కృష్ణ హరి,నరేష్, కార్తీక్, గిరిధర్,రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోర్ల కాపరులకు చిక్కన సరిహద్దు దొంగలు

**ఖమ్మం : (నగర నిజం బ్యూరో )ఏప్రిల్ 17,**నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో గోర్ల కాపరుల అప్రమత్తతతో గత రాత్రి (16-04-26)దొంగలు పట్టుబడ్డారు. -ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సమాచారం ప్రకారం, అనుమానాస్పద వ్యక్తులు రాత్రి సమయంలో నాచేపల్లి గ్రామ చేలకల సమీపంలో గోర్ల కాపరులు గుడారాల వద్ద తిరుగుతున్న అనుమానాస్పద వ్యక్తులను గమనించిన గోర్ల కాపరులు వెంటనే స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గ్రామ సెంటర్ లో వారిని బంధించి గ్రామ పంచాయతీ పెద్దలకు సమాచారం అందించారు. విచారణ జరుగుతోంది ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



# పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలి కలెక్టర్





- **ప్రతి సర్పంచ్ గ్రామానికి లీడర్ గా వ్యవహరించాలి.**
- **సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో గ్రామాలలో డ్రింకింగ్ వాటర్**
- **సమస్యలను నిర్మూలించాలి**
- **ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సమన్వయంతో గ్రామంలో సుపరిపాలన అందించాలి.**
- **15వ ఆర్థిక సంఘం విధుల వినియోగంపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు వర్క్ షాప్ నిర్వహణ**
- **గ్రామాల్లో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలి**
- **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ బ్యూరో : నగర నిజం :**పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలని. ప్రతి సర్పంచ్ గ్రామానికి లీడర్ గా వ్యవహరిం. చాలని. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారుశుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు, కంప్యూటర్ ఆపరేటర్లకు 15 ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో 15 వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా వినియోగించి గ్రామా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు మోడల్ గా తీర్చిదిద్దాలని, గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులపై దృష్టి సారించాలన్నారు, అంగన్వాడీ బిల్డింగ్స్, జిపి బిల్డింగ్స్ లేని గ్రామాలకు నూతన బిల్డింగ్స్ ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రత్యేక అధికారి, పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ సమన్వయంతో గ్రామ పంచాయతీలో పనులు సవ్యంగా నడవాలన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని 15 ఆర్థిక సంఘం నిధులను అన్ని గ్రామాలకు ప్రభుత్వం అందించిందని ,వాటితో గ్రామాల్లో సమస్యలు లేకుండా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. నిధుల వినియోగం లో అక్రమాలకు తావులేదన్నారు. నిధులు సక్రమంగా వినియోగించక పోతే ,అక్రమాలు జరిగితే సర్పంచ్ , కార్యదర్శుల పై చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. గ్రామాల్లో త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఈ.ఈ మిషన్ భగీరథ ఇంట్రా సంపత్ కుమార్, గ్రిడ్ డి.ఈ నాగభూషణం, డిఎల్పిఓలుసాయి బాబు, తిరుపతి రెడ్డి ,అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మెట్రో స్టేషన్‌కు బాంబు బెదిరింపు

**హైదరాబాద్:**ఉప్పల్ మెట్రోస్టేషన్‌లో బాంబు ఉన్నట్లు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి బెదిరించాడు. మెట్రోస్టేషన్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, అప్రమత్తమైన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అయితే, అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తనిఖీల్లో ఎలాంటి బాంబు గుర్తించలేదని పోలీసులు వెల్లడించారు.



# వాటర్ ట్యాంకర్ డ్రైవర్ అదృశ్యం

- సమాచారం తెలిస్తే 'డయల్ 100' కు తెలపాలని

**విజ్ఞప్తి**

**మేడ్చల్ ఏప్రిల్ 17 (నగర నిజం):**మేడ్చల్ పరిధిలోని ఎస్.ఎస్.ఆర్ కె.ఎల్.ఆర్ నగర్, బి-విభాగం, రోడ్ నెంబర్ 2 కు చెందిన ప్రభాకర్ రెడ్డి వద్ద వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా పనిచేస్తున్న బండారి నాగరాజు గౌడ్ (40) అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ ఎస్సై సురేష్ తెలిపారు.పోలీసులు ట్యాంకర్ యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండలం, ఎక్మాయి గ్రామం, మైనారిటీ వాడకు చెందిన నాగరాజు గౌడ్ కొద్ది రోజుల క్రితమే పనిలో చేరాడు. ఏప్రిల్ 4వ తేదీ ఉదయం 5:00 గంటలకు నీటి వాహనం తీసుకుని కండ్లకోయ గ్రామ సమీపంలోని ఓ ఇంటి వద్ద నీళ్లు నింపడానికి వెళ్ళాడు. అయితే, అక్కడ వాహనంతో పాటు తన సెల్ ఫోన్ వదిలేసి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. యజమాని ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడంతో అక్కడికి వెళ్లి చూడగా ట్యాంకర్ వద్దకు వెళ్లి చూడగా ట్యాంకర్ అక్కడే వదిలేసి ఉండడం గమనించిన ట్యాంకర్ యజమానివెంటనే కుటుంబ సభ్యులను విచారించగా ఆయన ఇంటికి కూడా చేరుకోలేదని తెలిసింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో యజమాని ప్రభాకర్ రెడ్డి మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అదృశ్యమైన వ్యక్తి ఆనవాళ్లు ఇవే.. చామనచాయ రంగులో ఉంటాడు, తెలుపు రంగు చొక్కా, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. తెలుగు భాష స్పష్టంగా



మాట్లాడతాడు.బాధితుడి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ ఎస్సై సురేష్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించామని, గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఆయన పేర్కొన్నారు.ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి ఆచూకీ గురించి ఎవరికైనా తెలిస్తే దయచేసి వెంటనే 'డయల్ 100'కు కాల్ చేసి కానీ, లేదా స్థానిక మేడ్చల్ పోలీసులకు గానీ సమాచారం అందించవలసిందిగా ఎస్సై సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ మండల

**కన్వీనర్ పి.జగన్**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 ( నగరనిజం ) :** 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పదివేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పి.జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.జగన్ మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన రూ.6 వేల కోట్ల రూపాయలను వెంటనే వెల్ఫేర్ బోర్డుకు జమ చేయాలని, 11 రకాల సంక్షేమ ఫలాలను కార్మికులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని, దీన్ని రద్దు చేసి



ప్రభుత్వం ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఒక్కరికి 3300 రూపాయలు ఇస్తున్నారని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 464 కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డులో దరఖాస్తు చేసిన వారికి ప్రాథమిక విచారణ చేసి గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికులపై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో క్లెయిమ్ లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డదయ్యాల అశోక్, బండి గణేష్, నర్సింహా, బత్తుల శ్రీనివాస్, యాదయ్య, కిషన్, సత్తయ్య, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# సీపీఆర్ పై అవగాహన కలిగి ఉంటే గుండెపోటు మరణాలకు అడ్డుకట్ట





- ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్
- శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు, స్టార్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్
- సీపీఆర్ పై డ్రైవర్లు, విద్యార్థులకు డాక్టర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్, శంషాబాద్ డీసీపీ రాజేష్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (నగరనిజం ప్రతినిధి):** గుండెపోటు మరణాలకు అడ్డుకట్ట వేయాలంటే ప్రతి ఒక్కరు సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్ పిలుపునిచ్చారు. గుండెపోటుకు గురైన వ్యక్తులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలిస్తే వారి నిండు ప్రాణాలు రక్షించిన వారవుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు హైదరాబాద్ శివారులోని శంషాబాద్ బేగమ్స్ ఇండియా గార్డెన్ ఫంక్షన్ హాల్ వేదికగా స్థానిక ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ మేరకు శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు - స్టార్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సీపీఆర్ పై ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి పర్యవేక్షణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు, క్యాబ్ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లతో సహా సుమారు 200 మందికి గోల్డెన్ అవర్ రెస్పాన్స్ అంశంపై శిక్షణ ఇచ్చారు.సీపీఆర్ ప్రాముఖ్యత, బేసిక్ లైఫ్ సపోర్ట్, ఫస్ట్ ఎయిడ్, ట్రామా కేర్ లో గోల్డెన్ అవర్ ప్రాధాన్యత అంశాలపై డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యఅతిథి హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్..... నేటి రోజుల్లో రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డవారు, గుండెపోటుకు గురైన వారు సకాలంలో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ గోల్డెన్ అవర్ ప్రాధాన్యత అనే అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జోయల్ డేవిస్ అభిప్రాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను, గుండెపోటుకు గురైన బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తే వారి నిండు ప్రాణాలను రక్షించిన వారు అవుతారని ఆయన పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లు మారడం, మానసిక ఒత్తిళ్ళ కారణంగా చాలామంది గుండెపోటు మరణాలకు గురవుతున్నారని జోయల్ డేవిస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించాలి అంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీపీఆర్, బేసిక్ లైఫ్ సపోర్ట్ అంశాలపై కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం జయప్రదం కావాలంటే ప్రజల మద్దతు తప్పనిసరి అని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ అభిప్రాయపడ్డారు. స్వచ్ఛందంగా ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ట్రాఫిక్ నేరాలకు అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుందన్నారు. మరోవైపు సమాజంలోని ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై
అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.

## గోల్డెన్ అవర్ లో రోగిని ఆసుపత్రికి తీసుకొస్తే రోగి బతుకుతాడు- డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి

గుండెపోటుకు గురైన బాధితులకు సీపీఆర్ నిర్వహించి గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తీసుకొస్తే రోజు ప్రాణాలు కాపాడడం సులభమవుతుందని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించాలని ప్రధాన లక్ష్యంతో తాను తరచూ శంషాబాద్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు సీపీఆర్ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సాధారణ ప్రజానీకంతో పాటు విద్యార్థులకు, పోలీసులకు సైతం సీపీఆర్ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవడమే కాకుండా ప్రతిరోజు తప్పనిసరిగా యోగా, వ్యాయామం చేయాలని డాక్టర్ హనుమంత్ రెడ్డి సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్ లోని శ్రీనివాస హాస్పిటల్స్ వద్ద బేసిక్ లైఫ్ సపోర్ట్, సీపీఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ సదస్సుకు హాజరై అవగాహన కల్పించుకోవాలని డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ సంజీవులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి ప్రమోద్ కుమార్ తదితరు అధికారులు పాల్గొన్నారు.







# సురంగల్ 14వ వార్డులో విద్యుత్ తీగల సమస్యకు తక్షణ పరిష్కారం డి.ఇ రమేష్ చంద్ర ఆదేశాలు

- డి.ఇ ని కలిసి వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్.



**మొయినాబాద్, 17 ఏప్రిల్ 2026, (నగర నిజం):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ 14వ వార్డులో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న విద్యుత్ తీగల సమస్యకు తక్షణ పరిష్కారం లభించే సూచనలు కనిపించాయి. వార్డులో కాలం చెల్లి వేలాడుతున్న విద్యుత్ తీగలు, నివాస గృహాల పైనుంచి ప్రమాదకరంగా వెళ్తున్న లైన్ల సమస్యపై వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ బుధవారం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డి.ఇ) రమేష్ చంద్ర ని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ, "ఎన్నికల ప్రచారంలోనే వార్డు ప్రజలు ఈ విద్యుత్ సమస్యను నా దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలు తీర్చడానికే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు జవాబుదారీగా ఉంటానని ఎన్నికల్లోనే మాటిచ్చాను. ఆ మాట నిలబెట్టుకునే దిశగా ఈరోజు డి.ఇని కలవడం జరిగింది" అని తెలిపారు. వార్డులో పాత లైన్లు లూజ్ అయిపోయి గాలివానకు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అవుతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజులు ఎగిరిపోతున్నాయని ఆయన డి.ఇ దృష్టికి తీసుకెళ్లారు. వడగళ్లు, వర్షాకాలం సమీపిస్తున్నందున ప్రమాదం జరగకముందే ఇళ్ల పైనుంచి వెళ్తున్న తీగలను, వేలాడుతున్న లైన్లను సరిచేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించి డి.ఇ రమేష్ చంద్ర, తక్షణమే మొయినాబాద్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఎ.ఇ) బానోతుకి ఫోన్ చేసి సమస్య ఉన్న ప్రాంతాన్ని సందర్శించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలం లోపు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. సత్వరమే స్పందించి ఆదేశాలు జారీ చేసిన డి.ఇ రమేష్ చంద్రకి కౌన్సిలర్ శ్రీధర్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డి.ఇ ఆదేశాలతో వార్డు ప్రజల చిరకాల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వార్డు వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగని అశోక్ గౌడ్ ఎలుగని లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లిలో కామ్రేడ్ కట్టెల బిక్షపతి మృతి

- నివాళులు అర్పించిన సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 ( నగరనిజం ) :** మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ కట్టెల బిక్షపతి ముదిరాజ్ మరణ వార్త తెలుసుకొని, సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా శుక్రవారం గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిక్షపతి ముదిరాజ్ 1982 నుండి సీపీఎం లో సుదీర్ఘ కాలం పాటు తనతో కలిసి భూ పోరాటం చేసి పేద ప్రజలకు భూమి పంచిన చరిత్ర ఉందన్నారు. ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారని, జ్ఞాపకాలను ఆయన గుర్తు చేశారు. పార్టీకి, ప్రజల కోసం ఎంతో కాలం పాటు కృషి చేసిన నిబద్ధత గల నాయకుడని పేర్కొన్నారు. వారి మరణం పార్టీకి మరియు స్థానిక ప్రజలకు తీరని లోటని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు, కావలి సురేష్, కావలి వెంకటరమణ నర్సింహా, కర్ణాకర్ రెడ్డి, స్వామి, నర్సింహా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు, మెదక్ 17 ఏప్రిల్ 2026ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో భారీగా జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దొంతి నరేందర్ కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 51 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని, ప్రభుత్వ హెల్త్ స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.అలాగే, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతి (ఓపీఎస్)ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల కు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ తదుపరి బెనిఫిట్స్ రాక మనోవేదన కు గురై మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనుదారులు మరియు కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలి : టీజీఈజేఏసీ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 ( నగరనిజం ) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీజీఈజేఏసీ జిల్లా నాయకులు పుట్టపాక ప్రవీణ్, సత్తు పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... పీఆర్సీ కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ తో జూన్ 2 లోపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు పేరుకు పోయి పెన్షనర్ కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారని, వాటిని ఏక మొత్తంగా చెల్లించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి సంఘాల సమావేశంలో చెప్పిన విధంగా కొత్త ఈహెచ్ఎస్ స్కీమ్ విధి విధానాలు రూపొందించి ఆరోగ్య కార్డులు తక్షణమే అందించాలని అన్నారు. ఎన్నికల మానిఫెస్టో లో చెప్పిన విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని , లేని పక్షంలో టీజీఈజేఏసీ తదుపరి కార్యాచరణ ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా 4 ప్రధాన డిమాండ్ లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, రమేష్, తిరుమలేష్, పాండు, బాలకృష్ణ, నరసింహ, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE